క్లుప్తంగా

గులాబీ జెండా ఎగరడం ఖాయం



బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరిన వారితో కమల్‌రాజ్, కొండబాల

బోనకల్‌: వచ్చే ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని జెడ్పీ చైర్మన్‌ లింగాల కమల్‌రాజ్‌ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పలు పార్టీల నుంచి 40 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జెడ్పీ చైర్మన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ కొండబాల కోటేశ్వరరావులు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ బందం శ్రీను, మండల అధ్యక్షుడు మల్లికార్జున్, రైతుబంధు కన్వీనర్‌ ప్రసాద్, తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై సమీక్ష



గృహలక్ష్మి దరఖాస్తులపై సమీక్ష నిర్వహిస్తున్న చైర్మన్, కమిషనర్

వైరా: వైరా మున్సిపాలిటీలో గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులపై శనివారం మున్సిపల్‌ చైర్మన్‌ సూతకాని జైపాల్, కమిషనర్‌ పితాని వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎంత మంది అర్హులు ఉన్నారు.. తదితర విషయాలపై చర్చించారు. వానాకాలంలో వ్యాధులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో యూడీసీ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ షేక్‌ సైదులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్‌ స్థల మార్పును విరమించుకోవాలి

మధిర: మధిర పట్టణంలోని బంజారా కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ గ్రామీణ వికాస్‌ బ్యాంక్‌ (ఏపీజీవీబీ) ఉన్నచోట నుంచి మరొక చోటుకు మార్చే ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ ఖాతాదారులు కోరారు. శనివారం బ్యాంక్‌ మేనేజర్‌ సంధ్యకి వినతిపత్రం అందజేశారు. ఖాతాదారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నచోటనే బ్యాంకును కొనసాగించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కల్యాణపు పుల్లారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కటకం నరసింహారావు, ముత్తయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో హరితహారం

కల్లూరు: కల్లూరు గురుకుల పాఠశాలలో శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్‌ శ్రీలత ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఈజీఎస్‌ జేఈ ఎస్‌ పుల్లారావు, సీఆర్‌పీ మేరగు వేలాద్రి, సిబ్బంది నాగుల్‌మీరా పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలించాలి

ఏన్కూరు: గృహలక్ష్మి దరఖాస్తుల పారదర్శకంగా పరిశీలించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్‌ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం సీపీఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ప్రచార ఆర్భాటాలకే పరిమితం అయిందన్నారు. రేషన్‌కార్డులు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు లేక అనేక మంది అనర్హులుగా ప్రకటిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు అమరనేని వీరభద్రం, మేడ భూషయ్య, మాదినేని వెంకన్న, పొన్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సత్తుపల్లిరూరల్‌: మండలంలోని కాకర్లపల్లిలో శనివారం ద్విచక్రవాహనం, సైకిల్‌ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కొమ్ముగూడెంకు చెందిన సోయం అజయ్‌ ద్విచక్రవాహనంపై సత్తుపల్లి వైపు వస్తుండగా కాకర్లపల్లిలో సైకిల్‌పై ఎదురుగా వచ్చిన చల్లారి మోహన్‌రావును ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికి గాయాలు కాగా, 108లో సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మోటార్లలో కాపర్‌వైరు చోరీ

ముదిగొండ: మండలంలోని వల్లభికి చెందిన ఏనుగుల వెంకటేశ్వర్లు, పిల్లుట్ల వెంకటేశ్వర్లు రైతులు వ్యవసాయ భూములకు సాగునీరు కోసం సాగర్‌ కాలువపై విద్యుత్‌ మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. రెండు విద్యుత్‌ మోటార్లలోని కాపర్‌వైరుతో ఉన్న వైరింగ్‌ కోర్‌ను శుక్రవారం రాత్రి దొంగిలించారని ఇరువురు రైతులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం



వైరా: 5కే రన్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్‌ మధుసూదన్, తదితరులు



మధిర: 5కే రన్‌ ప్రారంభిస్తున్న ఈఆర్‌ఓ గణేష్‌



సత్తుపల్లి: మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి

మధిర/సత్తుపల్లి/వైరా: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం వంటిదని ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని మధిర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి గణేష్, కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి, అదనపు కలెక్టర్‌ మధుసూదన్‌నాయక్‌ అన్నారు. శనివారం మధిర వ్యవసాయ మార్కెట్‌ యార్డ్‌ నుంచి ప్రారంభమైన 5కే రన్‌ స్థానిక అంబేడ్కర్‌ సెంటర్, రైల్వే స్టేషన్‌ రోడ్డు నుంచి రైల్వే ఓవర్‌ బ్రిడ్జి వరకు కొనసాగింది. మధిర అక్కడ నుంచి తిరిగి మధిర వ్యవసాయ మార్కెట్‌ యార్డ్‌ వరకు నిర్వహించారు. అదే విధంగా సత్తుపల్లిలోని స్థానిక జేవీఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, వైరాలోని పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల ఆధ్వర్యంలో.. 5కే రన్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఈవీఎం ఓటింగ్‌ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ రాజేష్, మధిర సీఐ జాటోత్‌ వసంత్‌ కుమార్, ట్రెయినీ ఐపీఎస్‌ అవినాష్‌ కుమార్, మున్సిపల్‌ చైర్మన్‌ కూసంపూడి మహేష్, ఏసీపీ రామానుజం, కమిషనర్‌ కె.సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్‌ వనమా వాసు, తహసీల్దార్‌ యోగేశ్వర్, సీఐ మోహన్‌బాబు, ఎంఈఓ బి.రాములు, ఎన్‌సీసీ అధికారి షాకీర్, వైరా ఏసీపీ ఎంఏ రహమాన్, సీఐ సాగర్‌నాయక్, మున్సిపల్‌ కమిషనర్‌ పి.వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు మేడా ప్రసాద్, జి.శంకరరావు, రామారావు, తహసీల్దార్‌ నాగేశ్వరరావు, డీటీ లు శ్రీనివాసరావు, రాము, లయన్స్‌క్లబ్‌ బాధ్యులు డాక్టర్‌ కాపా మురళీకృష్ణ, డాక్టర్‌ శ్యాంబాబు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల సాధనకు కృషి



కారేపల్లి: మాట్లాడుతున్న సీఎంఓ రాజశేఖర్‌

సత్తుపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రమాణాలు పెంచడంతో పాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు కీలక భూమిక పోషిస్తాయని సత్తుపల్లిలోని పాతసెంటర్‌ మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్‌ తెలిపారు. పాఠశాలలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషితో తల్లిదండ్రులు చొరవ తోడైతే విద్యార్థులు అన్నిరంగాల్లో ఎదుగుతారని తెలిపారు. కాంప్లెక్స్‌ చైర్మన్‌ నక్కా రాజేశ్వరరావు మాట్లాడగా షేక్‌ అహ్మద్, నాగమణి, పవన్, జయశ్రీ, లాల్‌ అహ్మద్, నర్సింహారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

మిడ్‌డే మీల్స్‌ వర్కర్లపై సీఎంఓ ఆగ్రహం..

కారేపల్లి: కారేపల్లి మోడల్‌ స్కూల్‌లో మధ్యాహ్న భోజన వర్కర్లపై సీఎంఓ రాజశేఖర్‌ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కారేపల్లి మోడల్‌ స్కూల్‌లో పేరెంట్స్, టీచర్స్‌ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. విద్యార్థుల తల్లిదండ్రులు పలు సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొచ్చారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, దీంతో పాటు కూరలు సరిగా వండటం లేదని తెలిపారు. అదే విదంగా పాఠశాలలో టాయిలెట్స్‌ అధ్వానంగా ఉన్నాయనడంతో సీఎంఓ వర్కర్లపై మండిపడ్డారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్‌ ఎండీ అక్తర్, ఉపాధ్యాయులు బాబురావు, జానకీరాములు, రాంప్రసాద్, దావిద్, నితిన్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వయ్యారిభామ మొక్కపై అవగాహన



ర్యాలీలో పాల్గొన్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

వైరారూరల్‌: మండలంలోని గన్నవరం గ్రామంలో అశ్వారావుపే వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పంటల్లో వ్యాపించే వయ్యారిభామ మొక్కలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వయ్యారిభామ మొక్కలు పంటల్లో కలుపు మొక్కగా పెరిగి పంటలను నాశనం చేస్తాయని వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన కల్పిస్తూ.. ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సునీత, రవికుమార్, ఫణిశ్రీ, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్‌ గ్లాసులు పంపిణీ



పెనుబల్లి: విద్యార్థినికి గ్లాస్‌ అందిస్తున్న దృశ్యం

పెనుబల్లి/వైరారూరల్‌: వియంబంజర్‌ జెడ్పీ పాఠశాలకు చెందిన 1989–1990 బ్యాచ్‌ పూర్వ విద్యార్థులు హెల్పింగ్‌ హ్యాండ్స్‌ సంస్థ ద్వారా పాఠశాలలోని విద్యార్థులకు శనివారం స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. రూ.6 వేలు విలువైన 250 గ్లాసులను అందించారు. అదే విదంగా వైరా మండలంలోని తాటిపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చింతోజు మోనిక జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, రాగి జావా తాగేందుకు గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరసింహారావు, వెంకటేశ్వరరావు, శ్రీను, లయన్స్‌క్లబ్‌ బాధ్యులు పెనుగొండ ఉపేందర్, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, కన్యదారి హనుమాయమ్మ, జ్యోతి, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి పరిశీలన



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

ముదిగొండ: మండలంలోని వెంకటాపురంలోని గ్రామకంఠం భూమిని ఖమ్మం ఆర్డీఓ గణేష్‌ శనివారం పరిశీలించారు. గతంలో తమ పూర్వీకులు నివాసం ఉన్నారని తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. గ్రామకంఠం భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని ఆర్డీఓ తహసీల్దార్‌ రామారావుకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఆర్‌ఐ వదా, సర్వేయర్‌ వెంకన్నలు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న నందానాయక్‌

కల్లూరు రూరల్‌: గిరిజన మహిళపై థర్డ్‌ డిగ్రీ ప్రయోగించిన ఎల్‌బీనగర్‌ పోలీసులపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండల ఎల్‌హెచ్‌పీఎస్‌ అధ్యక్షుడు బానోత్‌ నందానాయక్‌ అన్నారు. శనివారం హనుమతండాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. నాయకులు రాములునాయక్, టాకియా నాయక్‌ బుజ్జిబాయి, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం అన్ని మండలాల్లో ఫొటో అండ్‌ వీడియో గ్రాఫర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్‌ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆస్పత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల ఫొటో గ్రాఫర్లను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్‌



కల్లూరు: లూయిస్‌ డాగురే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



కొణిజర్ల: రోగులకు పండ్లు అందిస్తున్న ఫొటోగ్రాఫర్లు



తల్లాడ: రోగులకు పండ్లు అందిస్తున్న ఎస్సై సురేష్, వైద్యాధికారి రత్న మనోహర్‌

లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో ఫ్రీ మీల్స్‌ ఆన్‌ వీల్స్‌

సత్తుపల్లిటౌన్‌: ఫ్రీ మీల్స్‌ ఆన్‌ వీల్స్‌ 50వ రోజు ప్రోగ్రాంలో భాగంగా లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్‌ సెంటర్, గవర్నమెంట్‌ ఆస్పత్రి ప్రాంగణంలో 200 మందికి నిరుపేదలకు సత్తుపల్లిరూరల్‌ సీఐ హనుక్‌ చేతుల మీదుగా అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. సహర్ష, సత్యవాణి పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఫ్రీమీల్స్‌ ఆన్‌ వీల్స్‌ వాహనాన్ని నడుపుతున్న కేశవరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ అధ్యక్షుడు కృష్ణయ్య, కార్యదర్శి రమేష్, కృష్ణారావు, జగన్మోహన్‌రావు, సత్యనారాయణ, సత్యనారాయణ, గోపాలరావు, సోమిరెడ్డి, మోహన్‌రావు, ఉమామహేశ్వరరావు, రమ, సరస్వతి పాల్గొన్నారు.

కిష్టారంలో సోలార్‌ లైట్లు ఏర్పాటు



సోలార్‌ లైట్లను ప్రారంభిస్తున్న సర్పంచ్‌ రేణుక

సత్తుపల్లిరూరల్‌: సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామంలో సింగరేణి సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 40 సోలార్‌ వీధిలైట్లను శనివారం సర్పంచ్‌ రేణుక ప్రారంభించారు. గ్రామంలోని వీధుల్లో అవసరమైన చోట ఈ లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ ధనంజయరావు, పంచాయతీ కార్యదర్శి రవి, ఎంపీటీసీ సునీత, ఈశ్వర్, రాజు, జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ ముట్టడిని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న గోవిందరావు

కొణిజర్ల: రైతాంగ సమస్యలపై ఈ నెల 21న తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్‌ ముట్టడిని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు రమేష్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తనికెళ్ల గ్రామంలో జి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రీన్‌ఫీల్డు రహదారి వల్ల పంట పొలాలు నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, వెంకన్న, కోటేశ్వరరావు, పీవీరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

టీసీసీ 9వ వార్షికోత్సవ మహాసభను..

కల్లూరు: ఈ నెల 22న జరిగే తెలంగాణ క్రిష్టియన్‌ కౌన్సిల్‌ 9వ వార్షికోత్సవ ఆవిర్భావ మహోత్సవ సభను విజయవంతం చేయాలని టీసీసీ నిర్వాహణ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో మండలంలోని తాళ్లపెంట విజన్‌ బైబిల్‌ కళాశాలలో ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, టీసీస వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు బిషప్‌ ఎండీ సుదర్శన్‌ హాజరవుతారని తెలిపారు. కావున క్రిష్టియన్లు, టీసీసీ సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

పశుపోషణతో ఆర్థికాభివృద్ధి

మధిర: పశుపోషణతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నిదానపురం గ్రామ సర్పంచ్‌ బాదా కృష్ణారెడ్డి తెలిపారు. గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



వైరా: మాట్లాడుతున్న మధిర మెజిస్ట్రేట్‌ కార్తీక్‌

వైరా/తల్లాడ/సత్తుపల్లిటౌన్‌/ముదిగొండ: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర జ్యుడీషియల్‌ మేజిస్ట్రేట్‌ కార్తీక్, సత్తుపల్లి అదనపు జూనియర్‌ సివిల్‌ జడ్జి ఎస్‌కె ఆయేషా షరీనా, ఖమ్మం రూరల్‌ సీఐ రాజిరెడ్డి అన్నారు. వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, తల్లాడ క్రీస్తు జూనియర్‌ కళాశాలలో, సత్తుపల్లిలోని స్థానిక మైనార్టీగురుకుల కళాశాలలో, తల్లాడ మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలో.. శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పోక్సో చట్టంపై వివరించారు. బాల్య వివాహాలు, వరకట్నం, బాలకార్మిక వ్యవస్థ గురించి వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్‌క్లాస్‌ మెజిస్ట్రేట్‌ జె.గోపాలరావు, న్యాయవాదులు కిరణ్‌ రంజని, కటికాల వెంకటేశ్వరరావు, ఎస్‌.విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్‌ కత్తి వెంకటరామయ్య, తల్లాడ ఎస్సైలు మేడా ప్రసాద్, సురేష్, ఫాదర్‌ శ్రీకాంత్, ఏఎస్సై సాంబశివరావు, ఎస్సై గజ్జల నరేష్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఇందిర, క్రీస్తు జ్యోతి జూనియర్‌ కళాశాల యాజమాన్యం, సిబ్బంది, పోలీస్‌ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

15వ బెటాలియన్‌లో..



పరీక్ష చేస్తున్న వైద్యురాలు

సత్తుపల్లిరూరల్‌: మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్‌ బెటాలియన్‌లో కమాండెంట్‌ పి.వెంకటరాములు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బెటాలియన్‌ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్‌ పి.వెంకటరాములు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో బెటాలియన్‌ సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్‌భాస్కర్‌రావు, ఎం.శ్రీనివాసరావు, వైద్య నిపుణులు డాక్టర్‌ పి.రాజేష్, జనరల్‌ ఫిజీషియన్‌ డైకోనాలజెస్ట్‌ డాక్టర్‌ ప్రేమ్‌కుమార్, ఫిజియోథెరేఫిస్ట్‌ కె.కల్యాణి, ఫార్మసిస్ట్‌ ఎం.నాగమణి, ఏఎస్‌ఎంలు కుమారి, విజయలక్ష్మి, రాజేష్, బెటాలియన్‌ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో..

మండలంలోని కిష్టారం ఓసీ ప్రభావిత, పరిసర గ్రామాలలో మౌళిక సౌకర్యాల కల్పనలో భాగంగా కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజు ఆదేశాల మేరకు శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి సర్పంచ్‌ లలిత జగదీష్, డాక్టర్‌ అనుదీప్, వైద్య బృందం, కిష్టారం ఓసీ ఫిట్‌ సెక్రటరీ మురళీకృష్ణ, సంక్షేమాధికారి విజయ సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం..



పెనుబల్లి: ఏసీపీ రామానుజంకు కంటి పరీక్ష చేస్తున్న వైద్యాధికారి

పెనుబల్లి: వియంబంజర్‌ రాజసాయి మందిరం నిర్వాహకుడు జెన్నారెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరాన్ని కల్లూరు ఏసీపీ రామానుజం ప్రారంభించారు. వియంబంజర్‌ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఖమ్మం మమత మెడికల్‌ కళాశాల, జనరల్‌ మరియు సూపర్‌ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య సేవలు అందించారు. వీరిలో అవసరమైన వారికి కంటిపరీక్షల కొరకు మమతకు తరలించారు. కార్యక్రమంలో విజయ, ఉమ, సుశీల, శ్యామల తదితరులు పాల్గొన్నారు .

‘బీసీ బంధు’ను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

చింతకాని: స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష బీసీబంధుని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని నర్సింహాపురం, లచ్చగూడెం, రామకృష్ణాపురం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బీసీబంధు ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లు తక్షణమే గ్రౌండింగ్‌ అయ్యే విధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసిన నగదును యూనిట్ల ఏర్పాటుకు ఖర్చు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు దొడ్డా ప్రవీణ, గురిజాల జాన్సీ, కుటుంబరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సురేష్, శ్రీరామ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

సదాశివునిపాలెంలో దోమల మందు పిచికారీ



ట్రాక్టర్‌తో దోమల మందు స్ప్రే చేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్‌: మండలంలోని సదాశివునిపాలెం గ్రామంలో శనివారం దోమల మందు పిచికారీ కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కాలంలో డెంగీ, మలేరియా జ్వరాలు అధికమవుతుండడంతో సర్పంచ్‌ తంబూరు సరస్వతి, ఉప సర్పంచ్‌ కాల్నేని వెంకటేశ్వరరావుల ఆదేశాలతో పారిశుద్ధ్య కార్మికులు దోమల నివారణకు మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ మాట్లాడుతూ.. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో మురుగునీరు లేకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంబూరు దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ గ్రామశాఖ అధ్యక్షుడు మందపాటి సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

వేంసూరు: వేంసూరు గ్రామంలో పలు కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం పరామర్శించారు. వేంసూరుకు చెందిన కోట రామారావు, ఎస్సీ కాలనీకి చెందిన ఇక్కిరాల రామారావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన చెందారు. వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ పైజుద్దీన్, ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో అన్నదానం



అన్నదానం చేస్తున్న తూములూరు ఉపేందర్‌

మధిర: మధిర పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూములూరు ఉపేందర్, కమల కుమారి, రాజశేఖర్‌ తదితరుల ఆర్థిక సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్‌రావు ప్రారంభించారు.

బంజారా కాలనీలో..

స్థానిక బంజారా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేశారు. గార్లపాటి సత్యనారాయణ, శైలజ, వేమిరెడ్డి రవీందర్‌ రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షురాలు గుర్రం ప్రమీల ప్రారంభించారు. కార్యక్రమంలో గంగవరపు వీరారెడ్డి, చలువాది కృష్ణమూర్తి, కటకం నరసింహారావు, చేదే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయలో.. ఫేర్‌వెల్‌ డే

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల విజయ ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సర విద్యార్థులకు శనివారం ఫేర్‌వెల్‌ డే వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్‌ డాక్టర్‌ జి.జాన్‌బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విజయాపజయాలను సమానంగా తీసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్‌ డాక్టర్‌ శ్రీనివాస్, హెచ్‌ఓడీ నాగరాజు, విజయ ఇంజనీరింగ్‌ కళాశాల వైస్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ శ్రీనివాసరావు, డాక్టర్‌ ఫరీద్‌బాబా, డాక్టర్‌ శ్రీనివాసరావు, ఎంబీఏ హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.